# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 22 ఆగష్టు 2025




గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రి మండిపల్లి

## జాతీయ స్థాయి పుట్‌బాల్ జట్టుకి శ్రీవేద పాఠశాల విద్యార్థి

మదనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :



జాతీయస్థాయి పుట్‌బాల్ జట్టుకు శ్రీ వేద పాఠశాల విద్యార్థి నేహారెడ్డి ఎంపికయ్యారు. జులై 4,5వ తేదీల్లో పుట్‌బాల్ సబ్‌జూనియర్ బాలికల విభాగంకు మదనపల్లెలో శ్రీవేద పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పుట్‌బాల్ పోటీలల్లో జిల్లా తరపున పాల్గొని నేహారెడ్డి జట్టులో మంచి ప్రతిభ కనబరచినందున జాతీయస్తాయి జట్టుకు ఎంపిక అయింది. ఈనెల 23నుంచి 29వరకు జరిగే జాతీయస్థాయి పుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. శ్రీవేద పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మహేంద్ర నేహానిలు అభినందించారు.

# నిర్దేశిత లక్ష్యం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలి

కడప కలెక్టరేట్ , ఆగస్టు 21 ప్రభాతవార్త.



ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా పూర్తి చ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి, ఎంఐ ట్యాంకులు గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, స్వమిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు అమలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ, రీ సర్వే, ఇసుక సరఫరా తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు.. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై వీక్లీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు.ప్రస్తుతం.. వర్షాలు విరివిగా కురుస్తున్నందున జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్రా అవార్డుల ప్రదానంకు సంబంధించి.. ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో.. అందుబాటులో ఉన్న జలవనరులను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలన్నారు. భూగర్భ జల వనరులను పెంపొందించడంతో పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపే చర్యలను చేపట్టాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాల పర్ఫార్మెన్స్ రిపోర్టును ప్రతి రోజు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధేయతకు పట్టం

### జగన్మోహన్ రాజుకు రాజంపేట పగ్గాలు

### ఉప ఎన్నికల అభినందన సభలో చంద్రబాబు ప్రకటన





రాజంపేట, ఆగస్టు21ప్రభాతవార్త

రాజంపేట నియోజవర్గంలో పార్టీనే నమ్ముకుని అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తూ పనిచేస్తున్న చమర్తి జగన్మోహన్ రాజకు ఎట్టకేలకు సారధ్య బాధ్యతలు దక్కాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విధేయతకు పట్టం కట్టారు. ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయ దుందుభి మోగించడం కలిసి వచ్చింది. మంత్రి మండిపల్లితో కలిసి ఎన్నికల్లో పనిచేయడం ద్వారా పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలకంగా పని చేసి వైసిపి కోటను బద్దలు కొట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గం బాధ్యతలపై ప్రతిష్టంబన నెలకొంది. రాజంపేట బాధితులు అప్పజెప్పేందుకు పార్టీ వేచి చూసే ధోరణి పాటించింది. ఒంటిమిట్ట ఎన్నికల్లో గెలుపు ఏకపక్షం చేసి పార్టీ అప్పగించిన బాధ్యతలను జగన్మోహన్ నెరవేర్చడం అది నాయకత్వం తన ఆయన వైపు మొగ్గుచూపేలా చేసింది. సార్వత్రిక ఎన్నికల్లోసామాజిక సమీకరణలో భాగంగా రాయలసీమలో ఎక్కడ బలిజ వర్గానికి టికెట్ కేటాయించకపోవడం రాయచోటి నుంచి సుగవాసి బాల సుబ్రమణ్యం కు అవకాశం కల్పించారు. అప్పటికే జిల్లా అధ్యక్షునిగా జగన్మోహన్ రాజును ప్రకటించి ఉన్నారు. టికెట్ రాకపోయినా పార్టీ కోసం పని చేయాలని నాయకత్వం సూచించింది. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చింది. టికెట్ ఇవ్వకపోయినా జగన్మోహన్ రాజు పై నమ్మకంతో పార్టీ అధినాయకత్వం వర్గ రాజకీయాలతో కొట్టుమిట్టాడుతున్న మదనపల్లి నియోజకవర్గంలో ఎన్నికల బాధ్యతలను అప్పగించింది. అన్ని వర్గాలను ఏకపతాటిపైకి తీసుకురావడం ,ఎన్నికల్లో పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించడం మదనపల్లిలో పార్టీ అభ్యర్థి నవాజ్ షరీఫ్ గెలుపొందడంలో జగన్మోహన్రాజు క్రియాశీలకంగా పని చేశారు. దీంతో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు యువనేత లోకేష్ లు శభాష్ రాజు అంటూ అభినందించారు. ఈ క్రమంలోనే కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో తాత్కాలిక ఇంచార్జిగా జగన్మోహన్ రాజును పార్టీ నియమించింది. జగన్మోహన్ రాజు అధిష్టాన అప్పగించిన బాధ్యతను స్థాయికి మించి పని చేయడం ద్వారా శభాష్ అనిపించుకున్నారు. పార్టీ కమిటీల ఏర్పాటు , సంస్థాగత ఎన్నికల్లో అధిష్టానం ఆదేశాలను పాటించడం ద్వారా మరోసారి అధినాయకత్వం దృష్టిలో వివాదరహితునిగా మిగిలారు. ఇంతలోపే ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలు రావడం, అభ్యర్థి విషయంలో ఊహించిన విధంగా రెడ్డి సామాజిక అభ్యర్థిని బరిలోకి దించడం, గెలుపు బాధ్యతలు తన భుజ స్థంధాలపై వేసుకొని మంత్రి మండిపల్లితో కలిసిపోయి ఒంటిమిట్టలో 30 ఏళ్ల తర్వాత తెలుగుదేశం పార్టీ పతాకాన్ని రెపరెపలాడించారు. ఒంటిమిట్ట గెలుపు పై మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జనార్దన్ రెడ్డి కూడా అధిష్టానానికి జగరాజుకు సంబంధించి సానుకూల సంకేతాలు ఇచ్చారు. అటు పులివెందుల ఇటు ఒంటిమిట్ట ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయభేరి మోగించిన నేపథ్యంలో రెండు ప్రాంతాల వారిని అదిష్టానం అభినందించే కార్యక్రమం చేపట్టారు. ఊహించని విధంగా అభినందన సభలోనే చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రాజును రాజంపేట ఇన్చార్జిగా ప్రకటించారు. ఇంతకంటే మంచి సందర్భం ఏముంటుందనుకున్నారో ఏమో కానీ రాజంపేట బాధ్యతలు రాజుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఇన్చార్జ్ ఉత్కంఠకు సీఎం తెరదించారు. రాజకీయాల్లో ఏ పార్టీ అధినాయకత్వమైనా విధేయతగా ఉన్న వారినే ఆదరిస్తుందని జగన్మోహన్రాజు విషయంలో స్పష్టమైంది.పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఒక నియోజకవర్గ బాధ్యతలు దక్కడం ఆషామాషీ కాదు. అదేవిధంగా పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడంలో అధిష్టానం అంచనాలకు మించి జగన్ రాజు పనిచేయడమే ఆయన ముందున్న ప్రధాన కర్తవ్యం.

### ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూశాఖ

# కీలకపాత్ర పోషించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన తహశీల్దార్లు సిబ్బంది

మదనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మదనపల్లె మండలం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలన, ప్రజాసమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయడంపై గురువారం రెవెన్యూశాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజాసేవ పట్ల విధేయత, బాధ్యతల గురించి స్పష్టమైన మార్గదర్శకాలతో దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలనుంచి స్వీకరించిన అర్జీలు, భూముల రీసర్వే, భూవివాదాల పరిష్కారం, రికార్డులు వంటివి రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషించి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యం, అవినీతి కారణంగా రెవెన్యూ శాఖకు ప్రతి కూలత రాకుండా ప్రతి ఒక్కరు నిజాయితీగా, బాధ్యతగా వ్యవహరించి ప్రజాసేవలో పారదర్శకత చూపాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగ భద్రత కోల్పోవాల్సి వస్తుందని, పనులు సక్రమంగా చేయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన వినతులు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూవివాదాల ధరఖాస్తులు, భూముల రీసర్వే రికార్డుల ఆప్డేషన్ సుమోటో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఏడిఎస్‌బి పోర్టల్, రస్తా వివాదాలు తదితర అంశాల్లో రెవెన్యూ సిబ్బంది కీలకపాత్ర పోషించాలన్నారు. రెవెన్యూశాఖలకు సంబంధించిన వివిధ రకాల సేవలను అత్యంత వేగవంతంగా అందించే విధంగా రకాల యాప్‌లను, టెక్నాలజీని వినియోగించుకుని అత్యంత నాణ్యతమైన, త్వరతితగతిన పనులు చేసి పారదర్శకమైన పాలన అందించే విధంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ అధికారులకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో సబ్‌కలెక్టర్ చెల్లా కళ్యాణి, ఏడి సర్వేయర్, భరత్‌కుమార్, తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుకాసురుల దాహానికి ముగ్గురు ఎంబీఏ విద్యార్థుల బలి

### చెయ్యురు నదిలో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు



రాజంపేట, ఆగస్టు21ప్రభాతవార్త

ప్రభుత్వం నదుల్లో ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లాలని చెబితే ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు. నిబంధనలను నదుల్లోనే పూడ్చిపెడుతున్నారు. అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. ఇసుకను నదిలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి ముగ్గురు విద్యార్థులను బలిగొన్నారు. రాజంపేట రాయచోటి రోడ్డులోని బాలరాజ్ పల్లె వద్ద చెయ్యేరు నదిలో గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుతం కూడా ఇష్టారాజ్యంగా గుత్తేదారులు ఇసుకను నదిలో లోడేస్తున్నారు. పెద్ద ఎత్తున గోతులు ఏర్పడ్డాయి. రెండు రోజుల క్రితం పింఛా నది నుంచి 252 క్యూసెక్కుల నీటిని నదిలో విడుదల చేశారు. ప్రవాహం రావడంతో నదిలో పడిన పెద్ద గుంతలు కనిపించలేదు. సరదాగా నీటిలో ఆడుకునేందుకు వెళ్లిన 8 మంది విద్యార్థులు వెళ్లారు. ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు ఇసుక తవ్వి వేసిన గుంతలలో ఇరుక్కుపోయారు. వారిని రక్షించేందుకు ఓ విద్యార్థి ప్రయత్నించి వీలుపడక ఒడ్డుకొచ్చేసాడు.ముగ్గురికి ఈత రాకపోవడంతో దుర్మరణం పాలయ్యారు. మృతులంతా స్థానిక అన్నమాచార్య పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుతున్నారు. మృతుల్లో రాజంపేట మండలం గాలివారిపల్లి చెందిన దిలీప్, ఒంటిమిట్ట మండలం మండపం పల్లెకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్ రెడ్డి, కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన పీన రోతు కేశవ గా గుర్తించారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్మార్ట్ కిచెన్ స్థలంను పరిశీలించిన సీఈవో ఓబులమ్మ

రాజుపాలెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం స్మార్ట్ కిచెన్ నిర్మాణమునకు స్థల పరిశీలన చేసిన జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్మార్ట్ కిచెన్ నిర్మాణమునకు స్థలం ను జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ పరిశీలించి నిర్మాణమునకు సౌకర్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏం రామనాథరెడ్డి, ఎంఈఓ ప్రసాద్, ఈఓపిఆర్డి షాకీర్ అలీ ఖాన్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు రైల్వే లోకో షెడ్‌కు పూర్వ వైభవం

### రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నతో ఎంపి మేడా



కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నతో భేటీ అయిన ఎంపీ మేడా రఘునాథరెడ్డి

రాజంపేట, ఆగస్టు21ప్రభాతవా ర్త

బ్రిటిష్ హయాంలో ఒక వెలుగు వెలిగి, ఇటీవల వరకు ఎంతో ఘన చరిత్ర కలిగిన ఉమ్మడి కడప జిల్లా నందలూరు రైల్వే లోకో షెడ్ కు పూర్వ వైభవం కల్పించాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ను వైసీపీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి తో గుంటకల్ డివిజన్లో సౌత్ సెంట్రల్ రైల్వే పరంగా నందలూరులో బ్రిటిష్ కాలంలోనే లోకో షెడ్ ఏర్పాటు చేసి, అనేక రైల్వే కార్యాలయాలు కూడా ఉన్నాయన్నారు. కానీ ఇప్పుడు అన్ని తరలిస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు.నందలూరుని రైల్వే పరంగా పూర్వ వైభవం కల్పించాలని కోరారు. అలాగే చెన్నైకి, హైదరాబాద్ కు , ఢిల్లీ ముంబై వంటి ముఖ్యమైన పట్టణానికి వెళ్లడానికి నందలూరు ,రాజంపేట రైల్వే స్టేషన్ లో పలు రైళ్లు నిలుపుదల లేక హాస్పిటల్ కీ, ఉన్నత చదువుల కోసం విద్యార్థులు, వ్యాపారం కోసం ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ తెలిపారు. చెన్నై డివిజన్‌లోని రెడ్డిపల్లె పురాతన రైల్వే స్టేషన్లలో ఒకటి. రెడ్డిపల్లె చుట్టూ ఉన్న దాదాపు 20 గ్రామాలు విద్యా సంస్థలు కార్యాలయాలు, సమీపంలోని మార్కెట్లు మొదలైన వాటికి వెళ్లడానికి ఈ స్టేషన్‌పై ఆధారపడతాయనీ,ఈ స్టేషన్ గుండా వెళ్ళే రైళ్లలో ఏపీ స్టాప్ లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇకనైనా ఈ స్టేషన్లో రైలు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

మదనపల్లి క్రైమ్, ఆగస్టు 21 ప్రభాతవార్త.



వెస్ట్ బెంగాల్ చెందిన ఖదీర్ హత్య కేసులో నిందితులు పి అసిఫ్ ఖాన్ (40), షేక్ మోలా (33) లను అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించినట్లు గుంతకల్లు రైల్వే పోలీస్ డిఎస్ పి శ్రీనివాస్ ఆచారి, ధర్మవరం రైల్వే సిఐ అశోక్ కుమార్‌లు తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. వెస్ట్ బెంగాల్ కి చెందిన ఖదీర్ ఐదు సంవత్సరాల నుంచి మదనపల్లి లో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవాడు. దీంతో పాటు ఒరిస్సా రాష్టం నుంచి గంజాయి తెచ్చి మదనపల్లి విక్రయం చేసేవాడు. మదనపల్లి పట్టణం బసిని కొండ లో నివాసం ఉన్న జహీర్ ఖాన్ కుమారుడు ఆసిఫ్ ఖాన్, అతను తల్లి కూడా ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి విక్రయాలు చేసేవారు. గంజాయి విక్రయించే సమయంలో ఖదీర్, ఆసిఫ్ ఖాన్ లో ఒకరికొకరు పరిచయమయ్యారు. అనంతరం ఆసిఫ్, ఖదీర్ వద్ద గంజాయి కొనుగోలు చేసి స్నేహితులు సుల్తాన్, మోలాలకు విక్రయించేవాడు. ఈ క్రమంలో ఆసిఫ్ నెలరోజుల క్రితం రెండు కేజీలు గంజాయి కావాలని ఖదీర్ కు 50 వేల రూపాయలు ఇచ్చాడు. నగదు తీసుకున్న ఖదీర్ గంజాయి ఇవ్వకపోగా డబ్బు వెనక్కి ఇవ్వలేదు. దీంతో ఈ నెల 15 వ తేది ఆసిఫ్ తన స్నేహితులైన సుల్తాన్, మోలా, మరో ఇద్దరు కలిసి, అంగళ్లు వద్ద తన ఇంట్లో ఉన్న ఖదీర్ ను కారులో కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు వదిలి తీసుకెళ్లి నీలగిరి కట్టెలతో చితకబాదారు. ఖదీర్ గంజాయి తెప్పిస్తానని చెప్పడంతో అదే రాత్రి 7:30 సమయంలో మదనపల్లె కు తీసుకొచ్చారు. అసిఫ్ వాళ్ళింట్లో మరోసారి అతన్ని చితక బాధడంతో ఖదీర్ మృతి చెందాడు. ఖదీర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆసిఫ్, స్నేహితుడైన సుల్తాను చెప్పగా, మృత దేహాన్ని రైలు పట్టాలపై పడి వేస్తే, రైలు కిందపడి చనిపోయినట్లు అనుకుంటారని సలహా ఇచ్చాడు. సుల్తాన్ సలహా మేరకు ఆసిఫ్, మోలా తో కలసి తన ఆటోలో శవాన్ని మదనపల్లి రైల్వే స్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. మృతదేహాన్ని రైలు పట్టాలపై వేయడానికి ప్రయత్నిస్తుండగా, ఆ సమయంలో ఓ వాహనం లైట్లు వేసుకొని వస్తుండడం చూసి భయంతో బ్రిడ్జి మెట్లపై పడేసి పారిపోయారు. హత్య కేసు దర్యాప్తు చేసిన సీఐ అశోక్ కుమార్, ఎస్సై బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా, సిబ్బందిని గుంతకల్లు ప్రభుత్వ రైల్వే పోలీస్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసాచారి లు అభినందించారు

## మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం

సుండుపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సుండుపల్లె ఈడికి పల్లె నందు నేటి ఉదయం ఉదయం 10:30 గంటలకు ఈడిగపల్లి సచివాలయం నందు అలాగే మధ్యాహ్నం పెద్దినేని కాలువ గ్రామ సచివాలయం నందు అలాగే 23వ తేదీ( రేపు) ఉదయం మాచి రెడ్డి గారి పల్లె గ్రామం సచివాలయం నందు మధ్యాహ్నం మునింపాడు గ్రామ సచివాలయం నందు శాస్త్రవేత్తతో రైతులకు మామిడి కోత తర్వాత తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది కాబట్టి రైతులందరూ ఈ శిక్షణా కార్యక్రమంనకు హాజరు కావలసినదిగా మరియు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా ఉద్యానవన శాఖ అధికారి ఎన్. వనిత బాయ్ తెలియజేశారు.

## మంత్రి సమక్షంలో టీడీపీ లో చేరిక...

లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త

విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో గురువారం వైసీపీ నుండి పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.వైసీపీ వైఫల్య పాలనతో విసిగిపోయిన ప్రజలు, నాయకులు ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తుకు హామీ ఇచ్చే పార్టీగా తెలుగుదేశం పార్టీనే విశ్వసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశ్వాసం, నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. ఇలాంటి చేరికలు రాబోయే రోజుల్లో మరింత పెరుగుతాయని, టీడీపీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాయచోటి నియోజకవర్గ ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా నిలిచి, వారి సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి త్యాగం, కృషి పట్ల గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసంతో ఈ రోజు పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పోలిరెడ్డి సుబ్బారెడ్డి (Ex YCP రాష్ట్ర కార్యదర్శి, Ex DCCB డైరెక్టర్, తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి (Ex ఎంపీపీ – లక్కిరెడ్డిపల్లి), ఎస్. అజమతుల్లా (Ex కోఆప్షన్ మెంబర్), బడుగు వాసుదేవుడు (బి సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు), రెడ్డన్నగారి రాజేందర్ రెడ్డి (Ex MPTC – పందిళ్ళపల్లి), ఎం. విజయ భాస్కర్ (Ex HDS – లక్కిరెడ్డిపల్లి), షేక్ మహమ్మద్ రఫీ, (Ex HDS – లక్కిరెడ్డిపల్లి), పటాన్ షాదుల్లా ఖాన్ (మైనారిటీ సీనియర్ నాయకులు), రేపన వెంకటేశు (బీసీ నాయకులు , కోడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎస్. ఆంజనేయులు, నరసింహులు, రవి ఆచారి తదితర గ్రామ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఆత్మహత్యపై కమిటీ విచారణ

దువ్వూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో గత సంవత్సరం మే 6వ తేదీన అప్పుల బాధతో తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న రంగగాళ్ళ బుజ్జి సంఘటనపై అధికారుల కమిటీ గురువారం విచారణ జరిపింది. ఈ విచారణ కమిటీలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటనకు గల కారణాలను అలాగే అప్పులు వ్యవసాయం సరిగా పండక పోవడంతో వచ్చిన నష్టాల గురించి గ్రామస్తులతోనూ అలాగే బంధువులతోనూ, కుటుంబ సభ్యులతో విచారణ జరిపారు. ఈ విచారణ నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, తాసిల్దార్ సంజీవరెడ్డి, ఆర్ఐ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో రైతు మృతి

దువ్వూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్న బాకరాపురం గ్రామంలో గురువారం పొలం వద్ద విద్యుత్ షాక్ కు గురై చింతల పాశం శ్రీనివాసులు(54) అనే రైతు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి..చిన్న బాకరాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఉదయాన్నే తన పొలం వద్దకు వెళ్లి పంటకు నీరు అందించేందుకు గాను మోటర్ ను స్టార్ట్ చేశాడు. దీంతో ప్రమాదవశాత్తు స్టాటర్ కు సంబంధించిన వైర్లు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. అక్కడ ఉన్న బంధువులు, రైతులు కలిసి అతన్ని పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీనివాసులు మరణించినట్లు వైద్యులు దృవీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు.

## ఆర్టీసీ బస్సు పాసుల జారీ కౌంటర్ కిషోర్ విధులు నుంచి తొలగింపు

రాజంపేట, ఆగస్టు21ప్రభాతవార్త

రాజంపేట ఆర్టీసీ డిపోలో విద్యార్థులకు బస్సు పాసులు జారీ చేసే కౌంటర్ నిర్వాకుడు కిషోర్ ను విధులనుంచి తొలగించినట్లు ఆర్టీసీ డిఎం రమణయ్య గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. గత కొంతకాలంగా విద్యార్థుల బస్సు పాసుల జారీ విషయంలో విద్యార్థుల నుంచి అదనపు వసూలు చేస్తున్న ఇట్లు చేస్తున్నట్లు విద్యార్థుల నుంచి ఫిర్యాదులు అందడంతో ఆయనపై జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టి ఆయనను విధుల నుంచి తొలగించామని చెప్పారు. ఏఎన్ఎల్ పార్సెల్ డెలివరీలో అదనపు వసూళ్లు,విద్యార్థులు బస్సు పాసుల జారీ చేసే సమయంలో అదనపు వసూళ్లు చేస్తున్నారని పత్రికల్లో రావడం ఆ సమస్య తన దృష్టికి ఆలస్యంగా వచ్చినప్పటికీ తాము తొందరగా స్పందించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రాజంపేట డిపోలో ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వివరించారు. అదేవిధంగా ఉద్యాన కళాశాలలో చదువుతున్న విద్యార్థి అభిషేక్ పట్ల దురుసుగా ప్రవర్తించి ఆ విద్యార్థికి పాసు ఇవ్వకుండా నిరాకరించి బెదిరించిన విషయంపై కూడా ఎంక్వైరీ రిపోర్టు తయారుచేసి జిల్లా కలెక్టర్ కు నివేదికను అందజేశామని చెప్పారు. అభిషేక్ అనే విద్యార్థికి బస్సు పాసు ఇవ్వకపోవడంతో ఆ విద్యార్థి గత రెండు మూడు రోజులుగా చార్జీలు చెల్లించి కళాశాలకు వెళుతున్నారని ఆ విద్యార్థికి చార్జీలు తాను చెల్లించి బస్సు పాసులు రెన్యువల్ చేసి అందజేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ మాధవి లత పాల్గొన్నారు.

## ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు

సిద్ధవటం ఆగస్టు 21 ప్రభాతవార్త



రాజంపేట టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన చమర్తి జగన్మోహన్ రాజు విజయవాడ నుండి రాజంపేటకు విచ్చేయు సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు సిద్ధవటం నందు భారీ ఏర్పాటు చేస్తున్నారు జనసేన రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా భారీ పూలదండ పటాకులు బ్యాండు వాయిదాలు ఏర్పాట్లు చేస్తున్నారు అలాగే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి దశరథ నాయుడు ఏపీ పంచాయతీరాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ జవహర్ భాష యువ నాయకుడు రాజానాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ చెంచయ్య నాయుడు పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యకర్తలు కమ్మపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద పూజలు చేసుకుని అనంతరం భారీ ర్యాలీ తోపోలీస్ స్టేషన్ టర్నింగ్ వరకు ర్యాలీ జరుగును అనంతరం భారీ కాన్వాయ్ తో రాజంపేట బయలుదేరును కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షుడు మోహన్ రెడ్డి తెలిపారు

## ప్రేమ విఫలమై యువకుడు మృతి

దువ్వూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో తాను ప్రేమించిన అమ్మాయి నాలుగు రోజుల క్రితం మరణించిందని తాను ఇంకా ఎందుకు జీవించాలని మనస్థాపం చెంది ఇడమడక గ్రామానికి చెందిన దారా వినోద్ కుమార్(27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. వివరాలు ఎలా ఉన్నాయి.. వినోద్ కుమార్ బుధవారం బైనపల్లి గ్రామం వద్ద గల కేసీ కెనాల్ లో మతిస్థిమితం లేక పడిపోయి ఉండటంతో స్థానికులు గుర్తించారు. వెంటనే గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి వారి బంధువులకు సమాచారం అందించారు. తండ్రి గాబ్రీయల్, బంధువులు కలిసి తన కుమారుడు వినోద్ కుమార్ పురుగుల మందు సేవించాడంతో వెంటనే చాగలమర్రి కేరళ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కొరకు పొద్దుటూరు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ గురువారం మరణించినట్లు తెలిపారు. తాను ప్రేమించిన అమ్మాయి ప్రొద్దుటూరులో నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోవడంతో దాంతో మనస్థాపం చెంది అతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడని బంధువులు ఫిర్యాదు చేశారు. ఈమెయిల్ లోకేషన్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ఠ

పులివెందుల,ఆగస్ట్ 21, ప్రభాత వార్త:



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే వెలం వారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామాలయంలో గురువారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో యజ్ఞాలు, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల గోపీనాథ్ శర్మ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు చైర్మన్ గా సాంబ శివారెడ్డి



బ్రహ్మంగారిమఠం ఆగస్టు 21ప్రభాత వార్త:

మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో బ్రహ్మంగారిమఠం మండలం సహకార బ్యాంకు చైర్మన్ గా యల్లటూరు సాంబ శివారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారిమఠం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పుట్టా, అధికారుల సమక్షంలో చైర్మెన్ గా యల్లటూరు సాంబ శివారెడ్డి, డైరెక్టర్ లుగా చాపాటి సురేష్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు అధికారులు, బ్రహ్మంగారిమఠం మండల టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,మండల నాయకులు ముడమాల పోలిరెడ్డి, యస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడనాడాలీ

పులివెందుల, ఆగస్ట్ 21, ప్రభాత వార్త:

హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడాలని సీడీయస్ ప్రాజెక్టు మేనేజర్ వలి అన్నారు.గురువారం స్థానిక రవణప్ప సత్రం హై స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఐఈసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన రాష్ట్ర స్థాయి క్యాంపెయిన్ ను కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీయస్ ప్రాజెక్టు మేనేజర్ వలి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని ,హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడాలని ముఖ్యంగా యువతకు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.అనంతరం హెడ్ మాస్టర్ చెంద్రశేఖర్ రావుమాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదనీ అంటించుకునే వ్యాధి అని కొనియాడారు హెచ్ఐవి ని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, నాగిన్ బాషా, వల్లి, పుష్ప రాజు, శాంత కుమారి, మేరీ అలాగే సీడీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

గాలివీడు, ఆగస్టు 21(ప్రభాతవార్త):

నూలివీడు గ్రామ పంచాయతీ కార్యదర్శి గాలివీడు ఇంచార్జ్ బి.ఆంజనేయులు నాయక్ విధినిర్వహణలో అలసత్వం వహించడం, ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించకపోవడంతో బుధవారం జిల్ల కలెక్టర్ శ్రీధర్ చామకూరి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీ చంద్రమౌళీశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రోజూ ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి చెత్త సంపద కేంద్రాలకు (ఎస్డబ్ల్యుపీసీ సెంటర్లకు) తరలించాలని పదే పదే రివ్యూ మీటింగ్‌లల్లో గ్రామ పంచాయతీలు సందర్శించినప్పుడు సూచనలు చేసినప్పటికీ ఆయన పెడచెవిన పెడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

## టీబి తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది

యర్రగుంట్ల ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిలమకూరు ఆల్ట్రా (ఐ సిఎల్) ఫ్యాక్టరీ కార్మికులకు గురువారం చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి చరిత రెడ్డి టీబి వ్యాధి గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. కార్మికులకు సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ టిబి వ్యాధి టిబి వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు ఎదుటి వారిపై పడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని తెలిపారు. అది నిర్ధారణ చేసుకోవడానికి ఎవరికైనా వారం కంటే ఎక్కువ దగ్గు వస్తూ ఉండటం బరువు తగ్గిన జ్వరం వస్తూ ఉన్నా టీబి లక్షణాలని, వెంటనే గల పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఊపిరితిత్తుల క్షయ ప్రమాదకరమని, సిమెంట్ ఫ్యాక్టరీలలో, గనులలో పని చేసే కార్మికులు జాగ్రత్త పాటించాలని, విరివిగా మాస్కు ధరించాలని, చేతిలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరైనా దగ్గినప్పుడు తుమ్మినప్పుడు కర్చీఫ్ ఉపయోగించాలని తెలిపారు. టీబి నిర్ధారణకు టీబి నాట్ మైక్రోస్కోప్ ద్వారా త్వరగా నిర్ధారించుకోవచ్చని, టీబి వ్యాధిగ్రస్తులకు 6 నెలల ట్రీట్మెంట్ ఉందని, పోషక ఆహారం కోసం ప్రభుత్వం ప్రతినెల వ్యాధిగ్రస్తుని అకౌంట్లో 1000 రూపాయలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగముని రెడ్డి టీబి జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్, స్టాఫ్ సూపర్వైజర్ సునీల్, యం ఎల్ హెచ్ పి శోభ రాణి ఆశ వర్కర్ చంద్రకళ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ కు గీజర్ వితరణ


పెనగలూరు ఆగస్టు 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెనగలూరు ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సౌలభ్యం కోసం పెనగలూరు తాసిల్దారు డి అమరేశ్వరి 50 లీటర్లు కెపాసిటీ కలిగిన గీజర్ను వితరణ గావించారు. హాస్టల్ వార్డెన్ హరికృష్ణ అధ్యక్షతన గురువారం సాయంత్రం విద్యార్థుల సమక్షంలో దానిని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటే ఏకాగ్రతతో చదువుకుంటాడని అన్నారు. విద్యార్థులు వేడి నీటితో స్నానం చేసి ఆరోగ్యంగా ఉండడానికి కోసం తాను ఈ గీజర్ను అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో బాగా కష్టపడి చదువుకొని ఉన్నత విద్యనభ్యసించాలని ఆకాంక్షించారు. అసలు వార్డెన్ హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తాసిల్దారు అమరేశ్వరి 30 వేల రూపాయలు విలువచేసే వేడి నీటి యంత్రాన్ని అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ కు విద్యార్థులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన సీఐ

రామసముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త



మండల పోలీస్ కార్యాలయాన్ని గురువారం పలు కేసు విషయాలపై సీఐ సత్యనారాయణ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. మండల కేంద్రం లోని పలు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ లతో సీఐ, ఎస్సై రమేష్ బాబు అవగాహన సదస్సు నిర్వహించారు. వారితో సీఐ మాట్లాడుతూ మహిళల భద్రత, బాల్య వివాహాలు, లా అండ్ ఆర్డర్ సమస్యలపై మహిళా పోలీస్ లు అవగాహనతో వ్యవహరించాలని మత్తు పదార్థాల వ్యవహారం ఆస్తుల దోపిడీ వంటి వాటిపై ప్రజలను చైతన్య పరిచి వివరించాలన్నారు.వాళీశ్వర స్వామి ఆలయ భూములు పై ఆలయ ఎండోమెంట్ అధికారి రమణా రెడ్డి తో చర్చించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు.నిబంధనలు పాటించని వారి పై చర్యలు తీసుకుంటామన్నారు .ఈ సమావేశంలో సి ఐ. సత్య నారాయణ, ఎస్సై డి. రమేష్ బాబు, ఏ ఎస్ ఐ హిమాచలపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు అభివృద్ధికి సహకరించండి

చాపాడు. ఆగస్టు 21. ప్రభాతవార్త:



రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణము టిటిడి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన అల్లాడుపల్లెరైతు సేవ సహకార సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అల్లాడుపల్లె సహకార బ్యాంకు సొసైటీ చైర్మన్ గా సీతారామపురం గ్రామానికి చెందిన మార్తల నరసింహారెడ్డి, డైరెక్టర్లుగా గోసుల వీరారెడ్డి ( గుండు వీరయ్య ), మేకల సుదర్శన్ బాబుల చేత డీసివో వెంకటసుబ్బయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. . ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్, ఏపీ, రవీంద్ర, కేసి కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ ద్వార్శల గురివిరెడ్డి, మాజీఎంపీపీ,వై, వెంకట సుబ్బారెడ్డి, టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, అల్లాడుపల్లె వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ సీఈఓ జాన్, రంగా, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్య

### మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

వేంపల్లె: ఆగష్టు 21 (ప్రభాత వార్త):



ఆర్కేవ్యాలీ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో విషాదం నెలకొంది. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో నిర్వహిస్తున్న ఒంగోలు ట్రిపుల్ ఐటీలో పీ 2 చదువుతున్న శ్రీకాకుళం జిల్లా ఏర్పేడు గ్రామానికి చెందిన నరసింహా నాయుడు అనే విద్యార్థి బాత్ రూమ్ లోని కిటికీ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. గురువారం తెల్లవారుజామున ఎవరూ లేని సమయంలో హాస్టళ్ గదిలో బాత్ రూమ్ లోని కిటికీ కి ఉరివేసుకొని బలవన్మరనానికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు గమనించి ట్రిపుల్ ఐటి యాజమాన్యానికి తెలుపడంతో హుటాహుటిన అతనిని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏవో రవికుమార్ లు విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విద్యార్థి మృదేహాన్ని పరిశీలించారు. అ నంతరం డైరెక్టర్ కుమారస్వామి గుప్తా , విద్యార్థులను ఆత్మహత్యకు గల కారణా లను అడిగి తెలుసుకున్నారు.

## గాయపడిన యువకుడు మృతి

జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మంచాల నవీన్(22) బుధవారం కర్నూలులో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే స్థానిక హరిజన కాలనీకి చెందిన నవీన్ జమ్మలమడుగు నుంచి ప్రొద్దుటూరు వెళ్లే రహదారిలో బైపాస్ రోడ్డు పనులు జరిగే ప్రదేశంలో ఉన్న ఇనుప డ్రమ్ములు వర్షానికి కనపడకపోవడంతో ప్రమాదానికి గురైనాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వైద్యులు మెరుగైన వైద్యంకోసం కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

# గౌరిశంకర్ నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలి

: వీధ్యుద్దీపాలు, డ్రైనేజీ, సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషిచేయాలి

: నాయకులకు, అధికారులకు విన్నవించుకున్న కాలనీ వాసులు

బద్వేలు అర్బన్, ఆగస్టు21 , ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు గౌరిశంకర్ నగర్‌లో కనీస వసతులు కూడా లేకపోవడంతో కొన్ని వీధులలో నివాసం ఉంటున్న పలువురు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి తప్పడం లేదు. గత ప్రభుత్వంలో గౌరిశంకర్ నగర్‌లో కొన్ని ఏరియాలలో మాత్రమే సీసీ రోడ్లు వేసి కొన్నివీధులలో కనీస వసతులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఆ కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలు వసతులు వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా సీసీ రోడ్లు , డ్రైనేజీ కాలువలు , విద్యుత్ స్థంభాలకు నోచుకోకపోవడంతో అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొని స్థానిక నివాసం ఉంటున్న కొందరు కలిసి విద్యుత్ స్థంభాల కొరకు కొంతమేర ఖర్చు పెట్టుకుని విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై ఉన్న గుంతలలో వర్షపు నీరు చేరి ఆ రహదారిలో వృద్ధులు, చిన్నారులతో పాటు పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పడంలేదు. ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారి రెండు వైపులా విషపురుగులు సంచరిస్తుండడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురి కావలసిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మున్సిపాలిటీ కుళాయి పైపులైన్ కనెక్షన్ కూడా అక్కడ లేదని, మున్సిపల్ అధికారులు, నాయకులు స్పందించి గౌరిశంకర్ నగర్‌లోని కుళాయి పైపులైన్, విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కాలనీలోని పలువురు కోరుతున్నారు. తాము స్థానికంగా ఉంటూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నా తమకు అవస్థ ఏమిటో అర్థం కావడం లేదని వాపోతున్నారు. మరో విషయం ఏమిటంటే ఏలాంటి వసతులు, గృహాలు లేని చోట కూడా సీసీ రోడ్లు వేశారు గాని తమ ప్రాంతాన్ని ఎందుకు విస్మరించారో అర్థం కావడం లేదని తెలుపుతున్నారు.



రోడ్డును ఇరువైపులా కప్పేసిన ముళ్లకంపలు

**అంధకారంలో గౌరిశంకర్ నగర్:**



మున్సిపాలిటీ పరిధిలోని గౌరిశంకర్‌నగర్‌లో కనీసం విద్యుత్ దీపాలు లేకపోవడంతో చిన్నారులు సాయంకాలం సమయంలో ట్యూషన్ కు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో విద్యుత్ దీపాలు లేక అంధకారం ఇంటికి చేరుకోవాలంటే రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదల కారణంగా విషపురుగులు సంచరిస్తుంటాయి. కావున స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు స్పందించి గౌరిశంకర్ నగర్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేసి, ముళ్ల కంపను తొలగించి , డ్రైనేజీని ఏర్పాటు చేయాలి

నోసం సంజీవరాయుడు, గౌరిశంకర్ నగర్‌వాసీ

**నాయకులు, అధికారులు చొరవ చూపాలి:**



కొన్ని వీధులలో కనీస వసతులు లేకపోవడంతో నిరంతరాయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నేటికి తప్పడం లేదు. గత ప్రభుత్వంలో కొన్ని వీధులలో సీసీ రోడ్లు కల్పించారు. కొన్ని వీధులలో సీసీ రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పిన నాయకులు మౌలిక వసతులు కల్పించడంపై చొరవ చూపకపోవడం బాధాకరం. కూటమి ప్రభుత్వంలో బద్వేలు ప్రాంతంలో అనేక వార్డులలో వసతులు కల్పించినట్లే గౌరిశంకర్‌నగర్‌లో కనీస వసతులైన వీధిరోడ్లు, విద్యుత్‌లైట్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసేందుకు నాయకులు, అధికారులు చొరవచూపాలి

గొడ్లవీటి వెంకటరమణ, గౌరిశంకర్ నగర్‌వాసి

## కలికిరిలో కార్యదర్శుల నిరసన

కలికిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలోని మండలాల్లో ఐవీఆర్ కాల్స్ తక్కువ రావడంతో కార్యదర్శులను డీపీవో రాధమ్మ తాత్కాలికంగా తొలగించడంపై కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా కార్యదర్శుల సంఘం యూనియన్ నాయకుల పిలుపు మేరకు గురువారం ఒక రోజు సెలవు తీసుకొని జిల్లా కేంద్రానికి రావాలని తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ డీపీవో అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. దీంతో కలికిరి మండల కార్యదర్శులు గురువారం సెలవు ప్రకటించాలని ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు నవాజుల్లా, ప్రధాన కార్యదర్శి గంగాదేవి, కార్యదర్శులు సాయికృష్ణ పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనసు చలించే విధంగా ప్రవర్తించవద్దు

- తల్లి స్థానంలో దండిస్తే తప్పు కాదు
- సంఘాలు నిజా నిజాలు తెలుసుకోవాలి
- జూనియర్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు

పెండ్లిమర్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త:



కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులను తల్లి స్థానంలో ఉన్న కళాశాల ప్రిన్సిపల్ దండిస్తే తప్పు లేదని పెండ్లిమర్రి జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అన్నారు. కొన్ని రోజుల క్రితం ఒకరిద్దరు విద్యార్థులు కళాశాలలో ప్రార్థనా సమయానికి ఆలస్యంగా రావడమే కాకుండా ప్రార్థన మధ్యలో ప్రవేశించడంతో కేవలం క్రమశిక్షణలో భాగంగా మరలా ఇలాంటి పొరపాటు చేయొద్దని ప్రిన్సిపల్ తన గదిలో మందలించారు. సీసీ కెమెరాలలో రికార్డు అయిన ఆ దృశ్యాలను కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికంగా చేసుకొని దుష్ప్రచారం చేయడం ద్వారా కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘాలకు తాము ఎవ్వరికీ ఫిర్యాదు చేయలేదని తమ పిల్లలకు అవసరమైన విద్యాబుద్ధులు నేర్పుతూ క్రమశిక్షణలో పెట్టేందుకు అవసరమైన భయం పెట్టాలని ప్రిన్సిపల్, అధ్యాపకులకు తామే స్వయంగా చెప్పామని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు నిజానిజాలు తెలుసుకోవాలని విద్యార్థుల మనస్సు చలించే విధంగా ప్రవర్తించవద్దని విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అనుమతులు తప్పనిసరి

పెండ్లిమర్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త:

వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని పెండ్లిమర్రి రూరల్ సీఐ చల్లని దొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డిలు పేర్కొన్నారు. పోలీసు, విద్యుత్తు తదితర శాఖలతో అనుమతి పొందాలన్నారు. అశ్లీల నృత్యాలకు అనుమతులు లేవని ఎవరైనా అతిక్రమించి ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. మండపం పరిసర ప్రాంతాల్లో మరియు నిమజ్జనం వద్ద చిన్న పిల్లలను తీసుకెళ్లవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిమజ్జనం నిమిత్తం వెళ్లే ప్రతి వాహనానికి రికార్డులు కచ్చితంగా ఉండాలన్నారు. పండగను సంతోషంగా జరుపుకోవాలని వారు సూచించారు.

## అమ్మవారికి వడిబియ్యం ప్రీతికరం

బద్వేలు అర్బన్, ఆగస్టు21 , ప్రభాతవార్త :

శ్రావణమాసంలో మహాలక్ష్మి అమ్మవారికి వడిబియ్యం వల్లింపుకార్యక్రమం నిర్వహించడం ఎంతో శుభసూచకమని వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధ నలక్ష్మి, సెక్రెటరీతులసి వసుంధర ,ట్రెజరర్ ఉరిమి పద్మావతి అన్నారు. గురువారం వనితాక్లబ్ ఆధ్వర్యంలో మహాలక్ష్మిఅమ్మవారికి వడిబియ్యం కార్యక్రమాన్ని రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయ్ చింతకుంట క్రిష్ణమూర్తి, సుంకురాజు, సతీమణి రాణి ప్రమీలదేవి,సముద్రాల చంద్రశేఖర్ సతీమణి మాధవిలత, మదళ్లపల్లె సత్యం సతీమణి శిరిషాదేవి, పరిటాల సుధాకర్, సతీమణి సువర్ణ, కోట మధుసూధనరావు,సతీమణిసులోచన తోపాటు పలువురు మహాలక్ష్మి అమ్మవారికి వడిబియ్యం వల్లింపుకార్యక్రమం పలువురు మహిళల చేతుల మీదుగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ప్రతి రోజూ పలువురు మహిళల చేతుల మీదుగా మహాలక్ష్మి అమ్మవారికివడిబియ్యం వల్లింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మవారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ఆలయ కమిటి అధ్యక్షులు పీవీఎన్ ప్రసాద్, సెక్రటరీ రమేష్‌లు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.




## రైతులకు శిక్షణ కార్యక్రమం..

వీరపునాయునిపల్లె, ఆగస్టు;21; ప్రభాతవార్త;

వీరపునాయునిపల్లె రైతు సేవా కేంద్రంలో గురువారం ఆత్మ వారి సహకారంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానంగా భూసార యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, సమగ్ర సస్య రక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులతో చర్చించడం జరిగింది. నేలలు వాటిలోని సహజంగా ఉన్న పోషక పదార్థాలతో పాటు, అదనంగా వేసిన సేంద్రీయ మరియు రసాయనిక ఎరువుల్లోని పోషకాలను మొక్కలకు అందజేసి పంట దిగుబడికి దోహదపడుతాయని, కాబట్టి నేలల్లో ఉన్న భూసారాన్ని తరచూ తెలుసుకోవటం ఎంతో అవసరమని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసరపు ఖర్చులు చేయకుండా, నేల సారవంతాన్ని కాపాడుకుంటూ, అధిక మరియు సుస్థిర దిగుబడులను పొందవచ్చని, దీనికి సంబంధించి రైతులు తమ పొలంలోని మట్టిని 23సం లకు ఒకసారి పరీక్ష చేయించుకుంటే పోషక పదార్థాల గురించేకాక, భూమిలోని చౌడు గుణాలను, ఎక్కువ సున్నం కలిగిన గుణాన్ని, విషపదార్థాల కలయికను(నేలలు కాలుష్యమైనప్పుడు) గుర్తించేందుకు కూడ భూసార పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం అవలంబించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వలన నేల ఆరోగ్యంతో పాటు ఆరోగ్యకరమైన పంటను పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పింఛన్లు తొలగించడం చాలా దారుణం

పులివెందుల, ఆగస్ట్ 21 ప్రభాత వార్త:

దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని పులివెందుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ తెలిపారు. 30 సంవత్సరాల నుంచి తీసుకున్న పింఛన్లు కూడా ఎందుకు రి వెరిఫికేషన్ చెయ్యవలసిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే అయితే ఈనెల 10వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు అని ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 8000మంది పింఛన్లు తొలగించాన్నారు ఎంతోమంది అనర్హులు సైతం అర్హులుగా ధ్రువీకరించినట్లుగా నోటీసు అందజేశారు అన్నారు. మరి కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ని. దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుంది అని చాగలేటి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు అర్హులైన దివ్యాంగులు పింఛన్లు ఇస్తామని అని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత కలిగిన ఎంతోమంది దివ్యాంగుల పింఛన్లు తొలగించడం తీవ్ర అన్యాయం అని అన్నారు రీ అసెస్మెంట్ ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులకు అందని పక్షంలో ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో. సునీల్, చాగలేటి రామసుబ్బయ్య కు ప్పాలపల్లి ఈశ్వర్.వీర పుల్లయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



పులివెందుల,ఆగస్ట్ 21, ప్రభాత వార్త:

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అని వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయము కళాశాల అసోసియేట్ డీన్ నాగరాజు అన్నారు. రైతులకు ఉద్యాన తోటలలో చిరుధా న్యాల సాగుపై ఉద్యాన కళాశాల, పులివెందుల అసోసియేట్ డీన్ ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణ మరియు స్వయం ఉపాధి కల్పనపై అవగాహన శిక్షణా కార్యక్రమము జరేగింది.ఈ కార్యక్రమంలో పులివెందుల మండలం లోని ఖియెద్దుల యేని గ్రామ ఎస్.సి. రైతులు మరియు ఇతర పల్లెల రైతులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా ఎస్.సి. రైతులకు ఉచితంగా . పికె ఎమ్ 1 మునగ మొక్క లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ గోపాచ్, అసోసియేట్ డీన్ మరియు డా శ్రీనివాసులు, అగ్రికల్చర్ అసోసియేట్ ప్రొఫెషర్ లు ఉద్యాన వనాల తోటలలో ఖిచిరుధా న్యాలఖి సాగు ఆవశ్యకతకు గురించి వివరించడం జరిగింది. ఈ ఉద్యాన అధికారి రాఘవేంద్ర మాట్లాడుతూ ఇది రైతులకు అధిక ఆదాయాన్ని తక్కువ సమయంలో ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసికోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతు సోదరులకు ఎకరాకు సరిపడా మునగ మొక్కలు మరియు విత్తనాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల ఆధ్యా అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డి "వెంకట సుబ్బయను, రామాంజునేయ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, వినయకు మారరెడ్డి, నాసలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎంఎస్ ప్రెసిడెంట్‌గా రామలక్ష్మమ్మ.

తంబళ్లపల్లె ఆగస్టు 21 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండల ఐకెపి మండల సమాఖ్య అధ్యక్షురాలుగా రామలక్ష్మమ్మ మరో మారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఏపిఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఎంఎస్ సమాఖ్య ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెస్ ప్రెసిడెంట్గా రామలక్ష్మమ్మ, కార్యదర్శిగా నౌజియా, కోశాధికారిగా ప్రమీల, ఉప అధ్యక్షురాలుగా సరస్వతి, ఉప కార్యదర్శిగా లక్ష్మీదేవిలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రతిగడపకు అందడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

# అంగన్వాడి వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)




అన్నమయ్య జిల్లా రాజంపేట ఐసిడిఎస్ ఆఫీసు వద్ద, గురువారం సాయంత్రం నాలుగు గంటలకి,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు అనుబంధం దేశవ్యాప్తంగా, బ్లాక్ డే సందర్భంగా, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు, ముఖ్య అతిథులుగా హాజరైన, సిఐటియు జిల్లాధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్. జిల్లా ఉపాధ్యక్షులు, విటేల్ రవికుమార్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ ఆయాలకు, కనీస వేతనాలు ఇవ్వకుండాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, గౌరవ వేతనం పేరుతో, వెట్టి చాకిరి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్, రద్దు చేయాలని, గ్రాట్యుటీ జీవో సవరించాలని, మట్టి ఖర్చులు జీవో విడుదల చేయాలని, మినీ వర్కర్లు 1800 పోస్టులకు పదవ తరగతి లేదనే కారణంతో మెయిన్ సెంటర్ గా మార్చలేదని, క్వాలిఫికేషన్ రిలాక్షన్ ఇచ్చి, అనుభవం కారణంగా మెయిన్ సెంట్రల్ గా మార్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ ఆందోళన సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కుప్పం దీక్షలకు వచ్చి మద్దతిచ్చి వేతనాల పెంచుతానని హామీ ఇచ్చారని, ఏడాది దాటిన వేతనాలు పెంచలేదన్నారు. గత 42 రోజుల సమ్మె సందర్భంగా జూన్లో యూనియన్ ఆధ్వర్యంలో జీతాలు పెంచుతాం ప్రభుత్వ మినిట్స్ అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రధాని నరేంద్ర మోడీ 1500 రూపాయల లెక్కన పెంచుతున్నట్లు, రెండుసార్లు ప్రకటించి మోసం చేశారని, ఇప్పటికైనా రాష్ట్ర యూనియన్ నాయకులను చర్చలకు పిలిపించి ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిడిపిఓ మేడంకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి విజయమ్మ, సెక్టార్ లీడర్లు వనిత, లావణ్య, స్వర్ణ, మమత శివ జ్యోత్స్న, విజయలక్ష్మి, లక్ష్మీదేవి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మానవతా విలువలు కలిగి ఉండాలి



గాలివీడు, ఆగస్టు 21(ప్రభాతవార్త):

సమాజంలో ప్రతి ఒక్కరూ మానవతా విలువలు కలిగి ఉండాలని చీమల చెరువుపల్లి మాజీ సర్పంచ్ పొట్టి జగన్నాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం మానవతా సంస్థ ఆవిర్భావం సందర్భంగా వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శాంతిర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజసేవకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని, ప్రపంచ శాంతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మానవతా సంస్థ ఆధ్వర్యంలో గాలివీడు మండలంలోనే గాక పక్క మండలాలైన ఎన్పీ కుంట, పెద్దమండెం మండలాల్లో కూడా శాంతిరథం, అంబులెన్స్, బాడీ ఫ్రీజర్ బాక్సులతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచడం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, ఉచిత వైద్యశిబిరాలు వంటి కార్యక్రమాలతో అందరి మన్ననలను పొందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంగల్‌రాజు, డైరెక్టర్ రామక్రిష్ణారెడ్డి, కార్యదర్శి శంకర, మానవతా రాయచోటి, గాలివీడు శాఖల సభ్యులు పాల్గొన్నారు.

# 49వ వినాయక చవితి మహోత్సవాలు



ప్రొద్దుటూరు అర్బన్ , ఆగస్టు 21, ప్రభాతవార్త :

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో నిర్వహిస్తున్న గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 49వ వినాయక చవితి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ అధ్యక్షుడు మార్తాల మల్లికార్జున రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాలయంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వైభవోపేతంగా నిర్వహిస్తున్న తరహాలోనే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. కావున ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి అల్లూ నరసింహారెడ్డి, కోశాధికారి తెల్లకుల వీర సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు చంద్ర గుప్తా, చంద్రశేఖర్ లింగయ్య, సహాయ కార్యదర్శి రాంపుల్లయ్య, దొంతు ఓబులేసు, నిర్వాహక కార్యదర్శులు టి. సుధీర్ నాయుడు, గోనా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, సేతు రావు, ఆహ్వాన పత్రిక కన్వీనర్లు వజ్రం శెట్టి రమేష్ బాబు, సురేష్, సుబ్బారావు, సభ్యులు సురేంద్ర, సుబ్బారామయ్య, శివశంకర్ రెడ్డి, వీరదేశిక్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వాడుకోవాలి

యర్రగుంట్ల ఆగస్టు 21 ప్రభాత వార్త



మండల పరిధిలోని బుధవారం తిప్పలూరు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సహకారంతో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ యస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్షలు మరియు నేల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరించారు. భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వాడుకోవడం వలన పెట్టుబడి ఖర్చులు తగ్గించు కోవచ్చు అని తెలిపారు. ఘన జీవామృతం మరియు ద్రవ జీవామృతం లని పంటలలో వాడుకోవడం వలన పర్యావరణ కాలుష్యం ని తగ్గించి భూసారాన్ని పెంచవచ్చు అని తెలిపారు. కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహ రెడ్డి మాట్లాడుతూ పంటలలో అధిక యూరియా వాడకం వలన పంటలకు చీడ పీడలు ఎక్కువ వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది అని కావున యూరియా వాడకం ని తగ్గించాలని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి సుచిత్ర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను గురించి సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి సుజన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది అని ఈ ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేసిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా సరిగా ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

# వ్యాసరచన పోటీలు

లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 21, ప్రభాతవార్త



మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర వ్యాసరచన పోటీలలో ప్రతి విద్యార్థి పాల్గొనాలని జామియాతే ఇతేహాదుల్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. హిందు వారి కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 31న ఆదివారం రోజు లక్కిరెడ్డిపల్లి ఉర్దూ హైస్కూల్ నందు మహమ్మద్ ప్రవక్త గురించి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు గురువారం తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలలో హిందూ ముస్లిం అన్ని వర్గాల వారు పాల్గొనవచ్చు అన్నారు 12 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి అర్హులన్నారు ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతి 10,000 రూపాయలు రెండవ బహుమతి 5000 రూపాయలు మూడవ బహుమతి 3000 రూపాయలు నగదు అందజేస్తామన్నారు వ్యాసరచన పోటీలు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:40 వరకు పరీక్ష పోటీలు నిర్వహిస్తామని వారు తెలిపారు వివరాలకు పూర్తి వివరాలు కోసం 9550737304, 8143880494, 9059228362 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జమియాతే ఇతేహదుల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తే క్రిమినల్ కేసులు

గాలివీడు, ఆగస్టు 21(ప్రభాతవార్త):



అక్రమంగా మట్టి తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ భాగ్యలత హెచ్చరించారు. గురువారం ఆమె పెద్దచెరువులో మట్టి తరలిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం చెరువులోకి ట్రాక్టర్లు, జేసీబీ యంత్రాలు వెళ్లకుండా మార్గాలను మూసివేస్తూ ట్రెంచ్ (గొయ్యి) తీయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుట్టలు, వాగులు, వంకలు చెరువుల్లో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తే క్రిమినల్ కేసులు పెట్టి జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేస్తామన్నారు. అంతేగాక క్రింది స్థాయి సిబ్బంది ప్రలోభాలకు పాల్పడి మట్టి వ్యాపారులకు సహకరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# 23న రక్తదానం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగష్టు 21, ప్రభాతవార్త :



విశ్వ బంధుత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న రక్తదానం నిర్వహిస్తున్నామని బ్రహ్మకుమారీలు శివ లక్ష్మి, హిమ బిందు తెలిపారు. గురువారం స్థానిక బొల్లవరం లోని విశ్వ సద్భావన (ఓం శాంతి) భవన్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ యోగిని ప్రకాశమణి దాదీ 18వ పుణ్య స్మృతి సందర్భంగా ఈ నెల 25వ తేదీ ప్రపంచ వ్యాప్తంగా విశ్వ బంధుత్వ దినోత్సవంగా నిర్వహించనున్న నేపథ్యంలో 23వ తేదీ శనివారం ఓం శాంతి భవన్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావన, తహసీల్దార్ గంగయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు పాల్గొంటారని తెలిపారు. కావున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ పుల్లారెడ్డి, వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మిదేవి పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ర్యాలీ



యర్రగుంట్ల ఆగస్టు 21 ప్రభాతవార్త

ప్రపంచ శాంతి కోసం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ శాంతి కోసం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులతో ఉపాధ్యాయ, అధ్యాపకులతో కలిసి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై నాగ మురళి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ త్రివిక్రమ్ రెడ్డి పాల్గొని శాంతికి చిహ్నమైన పావురాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మానవత్వానికి మించిన ఆస్తి లేదని, ప్రజలందరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు. ప్రపంచ శాంతి కోసం శాంతి ర్యాలీలో విద్యార్థిని విద్యార్థులతో మానవత ర్యాలీ లో పాల్గొని ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే నినాదాలతో శాంతివంతంగా ర్యాలీ నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ప్రపంచ శాంతి కోసం విద్యార్థిని విద్యార్థులతో నగర ప్రముఖులతో మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి ప్రతి ఒక్కరు ప్రపంచ మానవాళి శాంతిగా జీవించాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మానవ స్వచంద సంస్థ సభ్యులు అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా బదిలీలకు దరఖాస్తు ఆహ్వానం

ఎడ్యుకేషన్ ఆగస్టు 21 ప్రభాతవార్త :

ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపల్ మరియు మునిసిపల్ కార్పొరేషన్ యాజమాన్యముల పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు అదే యాజమాన్యములలో అంతరజిల్లా బదిలీలకు నోటిఫికేషన్ విధులు చేశారు అనుమతి Part(1), Dt 20 విడుదల చేశారు. తేది. 31.07.2025 నాటికి 2 సంవత్సరములు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు ఈ అంతరజిల్లా బదిలీలకు తేది.21 నుండి తేది.24 వరకు "LEAP" ద్వారా ధరఖాస్తు చేసుకొనవలయును. అంతరజిల్లా బదిలీలకు సంబందించిన మార్గదర్శకాలు, అవసరమయిన ప్రొఫార్మాలు అన్ని వై.యస్.ఆర్. కడప జిల్లా అంతర్జాలము www.kadapadeo.in నందు ఉంచడమైనదని వై.యస్.ఆర్. కడప జిల్లా విద్యాశాఖాధికారి డా. యస్. షంషుద్దీన్ తెలియచేయుచున్నారు.

# ఆ స్కూల్లో విద్యార్థులే వంట మనుషులు

సిద్ధవటం ఆగస్టు21 ప్రభాతవార్త




ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదువుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నామకరణంతో నాణ్యమైన ఉచిత భోజనం మంజూరు చేసేందుకు వంట ఏజెన్సీలు సమకూర్చారు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఎయిటెడ్ ఎస్పీపివిడి హై స్కూల్ నందు గురువారం మధ్యాహ్నం భోజనంవిద్యార్థిలే తోటి విద్యార్థులకు వంట మనుషులుగా భోజనం వడ్డించారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నతమైన చదువు చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులుఆశలు పెట్టుకున్న వారి ఆశలు నిరాశయ్యాయి నలుగురు విద్యార్థులు తోటి విద్యార్థులకు భోజనం వడ్డిస్తూ ఉండడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు హై స్కూల్ నందు 172 మంది విద్యార్థులు ఉండగా 150 మంది హాజరయ్యారు ప్రతిరోజు ఇదేవిధంగా విద్యార్థులు భోజనం వడ్డిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ఇలా జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు తనిఖీలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థులు వంట మనుషులుగా మారిన వైనంపై జిల్లా విద్యాశాఖ అధికారి,షంషుద్దీన్ వివరణ కోరగా విద్యార్థుల చేత భోజనం వడ్డించకూడదని అలా చేయడం సబబు కాదని వంట ఏజెన్సీ, మరియు స్కూల్ యాజమాన్యం కు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు.

# సమాజంలో లింగ ఆధారిత హింసను ఎదుర్కోవాలి

## మానవహక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు మంగమ్మ

కురబలకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



సమాజంలో లింగ ఆధారిత హింసను ఎదుర్కోవాలని అనకాపల్లి మానవహక్కుల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు బండారు మంగమ్మ అన్నారు. గురువారం మదనపల్లెకు సమీపంలోని మిట్స్ డీమ్డ్ టుబి యూనివర్శిటిలో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు లింగ సున్నితత్వం, సాంఘీకరణ, లింగ ఆధారిత హింస అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత, మానవహక్కుల పట్ల గౌరవం, సమాజంలో లింగ ఆధారిత హింసను ఎదుర్కోవాల్సిన తక్షణ అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. లింగ దుక్పదాలను రూపొందించడంలో సాంఘీకరణ ఎలా కీలక పాత్ర పోషిస్తుందో మరియు విద్యార్థులు, సమానత్వం, సంరిత సత్యానికి మద్దతుదారులుగా ఉండాలన్నారు. ఇంట్రాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు సందేశాలను నివృత్తి చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సహాహ విదానాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దోహద పడుతాయన్నారు. ఈ దోరణి క్యాంపస్‌ల్లోని విద్యార్థులకు గౌరవం, సమానత్వం భద్రతను ప్రోత్సహించడానికి మిట్స్ యూనివర్శిటి బలోపేతం చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాదిపతులు విజయలక్ష్మి, డాక్టర్ హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలుపరచాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 21 ప్రభాతవార్త :




ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంత వరకు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా RMPI జాతీయ కన్వీనర్ గంగాధరన్ డిమాండ్ చేశారు దేశ వ్యాప్తంగా అనేక కుంభకోణాలు వెలుగు లోకి వస్తె కేవలం ప్రతిపక్షాల మీద రుద్దడం ఏమాత్రం సబబు కాదని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు, ఏపీ రాష్ట్ర కార్యదర్శులు వెంకటేశన్, రమణయ్య, రాష్ట్రదర్శి కార్యవర్గ సభ్యులు అబ్దుల్ ఆలం, నాగరాజు, లెనిన్, కమిటి సభ్యులు శేషు, ప్రతిభ, చలపతి, గంగమ్మ, హిరణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ నందు ప్రవేశాలకు అనుమతి

తొండూరు ఆగస్టు 21 ప్రభాతవార్త :

స్థానిక తొండూరు మండల పరిధిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ఐటిఐ నందు 2025 26 సంవత్సరంలగాను మొదటి విడత, రెండో విడతలో భర్తీ కాగా మిగిలిన ఖాళీలకు భర్తీ చేయుట కొరకు మూడో విడతగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా iti. ap. gov. in website ద్వారా రిజిస్టర్ చేసుకోవడానికి చివరి తేదీ 26.08.2025 కొరకు ఈ ఐ టి ఏ సంస్థలో చేరుటకు పదవ తరగతి పాసైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఆధార్ మరియు కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని ప్రభుత్వ ఐటిఐ తొండూరులో తమ వివరాలు ఉచితంగా నమోదు చేసుకోవచ్చని ఆగస్టు 29వ తేదీన కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వై వెంకట్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వండి

ప్రొద్దుటూరు ఆగస్టు 21 ప్రభాతవార్త



భారతదేశ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి బలపరిచిన తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని మద్దతు తెలుపుతూ తెలుగు రాష్ట్రాలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇండియా కూటమి తరఫున రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించిన నేపథ్యంలో, ఆయనకు అన్ని పార్టీల మద్దతు లభించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సుదర్శన్ రెడ్డి అత్యున్నత న్యాయస్థానాల్లో చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన అనుభవం కలిగిన వ్యక్తి అని అలాంటి నాయకత్వం కలిగిన అభ్యర్థిని మన గెలిపించడం దేశానికీ, రాష్ట్రానికీ ఎంతో అవసరం అని అన్నారు. అలాగే , పార్టీలకు వర్గాలకు అతీతంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అన్ని రాజకీయ పార్టీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇచ్చి తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పార్టీలు తెలుగు బిడ్డ అయిన సుదర్శన్ రెడ్డిని ప్రోత్సహించాలని కోరారు. కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాలకు, మతాలకు మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది. దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి, అలాగే మాజీ ముఖ్యమంత్రి కూడా ఆలోచించి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి అని ఇర్ఫాన్ భాష అభిప్రాయపడ్డారు.

# యూరియా తక్కువ మోతాదులో వాడాలి.

మైదుకూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



మండలంలో ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం. చంద్రనాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ బాలగంగాధర్ రెడ్డి, ఎఫ్‌పిఓ మైదుకూరు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.జె డి ఎ మాట్లాడుతూ రైతులు లైన్ సోయింగ్ విధానంలో విధానంలో వరి పంట నాటుకుంటే గాలి వెలుతురూ బాగా తగులుతుందని చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలియజేశారు. వరిలో కొనలను తుంచి నాటడం వలన కాండం తొలచూ పురుగు ఉధృతి తగ్గుతుందని సూచించారు. వరిలో ఎకరాకు 20 కేజీల జింకు వాడాలని సూచించారు. యూరియా తక్కువ మోతాదులో వాడాలని మొత్తంలో వాడాలని సూచించారు.

# తమ సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల ధర్నా



తంబళ్లపల్లె ఆగస్టు 21 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యాలయం ముందు మండలంలోని అంగన్వాడీలు తమ సమస్యల సాధనకు ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం సిఐటియు పిలుపుమేరకు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షురాలు గౌరీ, కార్యదర్శి కరుణశ్రీ, మండల అధ్యక్షురాలు సులోచన లు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచి ఆర్ఆర్ఎస్ రద్దు చేసి మినీ సెంటర్ల జీవో ఇచ్చి మార్పులు చేర్పులు చేసి సంక్షేమ పథకాల అమలు తోబాటు గ్రాటివిటీ జి.వో లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం 2014, రాష్ట్రం 2019 నుండి వేతనాలు పెంచకపోగా పని భారం మోపారన్నారు. పోషణ ట్రాకర్, బాల సంజీవని ఫోన్లు పనిచేయకపోగా ఇచ్చిన ఫోన్లు నెట్వర్క్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఇంకా పలు సమస్యలు వినతిపత్రాన్ని సిడిపిఓ సుజాత కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

# బాకరాపేటలో టిడిపి నేతల సంబరాలు



సిద్ధవటం ఆగస్టు 21 ప్రభాతవార్త

సిద్ధవటం మండలం భాకరాపేట నందు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేసి గురువారం భాకరాపేటలోని టిడిపి సీనియర్ నేత కాడే చెంచయ్య నాయుడు నివాసంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.రాజంపేట ఇన్చార్జిగా జగన్మోహన్ రాజును నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు సిద్ధవటం టిడిపి నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రాజా నాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ పార్లమెంట్ కార్యదర్శి నాగమని రెడ్డి మల్లు వెంకట సుబ్బారెడ్డి అక్కిశెట్టి మనీ జ్యోతి సుబ్బారెడ్డి సుబ్బరాయుడు పొట్ట శివ టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ధనుర్వాత వ్యాధి నివారణకు తేటన్స్ వ్యాక్షన్ తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త



ధనుర్వాత వ్యాధి నివారణకు వ్యాక్షన్ తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు గురువారం ఏపీ మోడల్ స్కూల్లో ధనుర్వాద నివారణకు టెటనస్ యాక్షన్ విద్యార్థులకు వేయించారు ఈ సందర్భంగా ఆఎన్ఎమ్ రెడ్డమ్మ మాట్లాడుతూ ఇది క్లోస్ట్రీడియం టైటానిక్ అనే బ్యాక్టీరియా వలన కలిగే తీరని వ్యాధి అని ఇది నరాలు వ్యవస్థను ప్రభావితం చేసి కండరాలు బిగుసుకుపోయి నొప్పి జ్వరం వంటి లక్షణాలు దారితీస్తుందన్నారు కాబట్టి తప్పకుండా పిల్లలు ఈ వ్యాక్షను వేయించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివశంకర్ రెడ్డి ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పెనగలూరు ఆగస్టు 21 ప్రభాతవార్త



ఆగస్టు20 నుండి 24 తేదీల్లో ఒంగోలులో జరగబోయే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి పెనగలూరు మండల సమితి పిలుపునిధులు. నికర జలాల సాధన కోసం. మూతపడ్డ పరిశ్రమలు పునరుద్ధరణకు. జిల్లా సమగ్ర అభివృద్ధి అజెండాగా జరగబోయే ఒంగోలు మహాసభను అధిక సంఖ్యలో జనాభా తో ఎర్రజెండా ర్యాలీగా వచ్చి విజయవంతం చేస్తారని కోరుతూ పెనగలూరు మండలంలో పోస్టల్ విడుదల చేయడం జరిగినది మండల కార్యదర్శి గానుగ పెంట ఆదినారాయణ సహాయ కార్యదర్శులు బీదం రాజశేఖర్. ఈరి లక్ష్మీనారాయణ. కౌన్సిల్ సభ్యులు రేవూరి శంకరయ్య. సింగనమల శంకరయ్య. డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి పందికాల శివశంకర్. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిసి జయరాం మన్యం ఓబయ్య మన్యం నరసింహులు పాల్గొనడం జరిగినది

# సీజనల్ వ్యాధుల నియంత్రణలో విద్యార్థుల పాత్ర కీలకం



మదనపల్లిక్రైమ్, ఆగస్టు 21 ప్రభాతవార్త.

సీజనల్ వ్యాధుల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి కళీలుల్లాఖాన్ లు తెలిపారు. గురువారం మదనపల్లి వివేకానంద మునిసిపల్ ఉన్నత పాఠశాల, బి.టి. కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భార్గవి, సల్మాన్, ప్రిన్సిపాల్స్ కృష్ణవేణి, శ్రీదేవి, మరియు విజయలక్ష్మిల ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి కళీలుల్లాఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, ప్రజలు వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళి చికిత్స తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు, న్యుమోనియా, అతిసారం, టైఫాయిడ్, కామెర్లు, స్వైన్ ఫ్లూ, కంటి కలక వంటి వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గంగయ్య, కిరణ్, సురేంద్ర, ఏ.ఎన్.ఎంలు లీల, సూర్యలక్ష్మి, ఆశాకార్యకర్తలు రుక్మిణి, కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పెంపునకు ప్రతి పాదనలు

పీలేరు ఆగస్టు 21 ప్రభాతవార్త;

పీలేరు అసెంబ్లీ 163 నియోజకవర్గంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 20 పోలింగ్ కేంద్రాలు పెంచేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు నియోజకవర్గపు ఎన్నికల అధికారి అమరనాథరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో పురుషుల ఓటర్లు 1,15,105 ఓటర్లు, మహిళలు 1,19,954 ఓటర్లు, ఇతరులు 21 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 2,35,080 ఓటర్లు ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో 1200 ఓటర్లు కంటే మించిన పోలింగ్ కేంద్రాలు 20 ఉన్నాయని, వాటిని పునర్విభజన చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 281 పోలింగ్ కేంద్రాలకు మరో 20 కలిపి మొత్తం 301 పోలింగ్ కేంద్రాలు అవుతాయన్నారు. జనవరి 1కి కొత్త ఓటరు లిస్టు తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివకుమార్. డీటీ ప్రసాద్, ఎఎస్వో రెడ్డెప్పనాయుడు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి అమర్నాథ్ రెడ్డి

# మెగా అభిమానుల రక్తదానం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగష్టు 21, ప్రభాతవార్త :



మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో మెగా అభిమానులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ కె. గోపాల్ పాల్గొని మాట్లాడుతూ మెగా అభిమానులు రక్తదానం చేయటం చాల ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, మరియు మెగా అభిమానులు, షరీఫ్ టైర్స్, చంద్రధర్, హిమమ్, బాబు రావు,మధు, కొత్తపల్లి శంకర్ ,రాజు ,రాము, రమేష్ హర్షవర్ధన్, శేఖర్, నంద మెగా శ్యామ్, చెన్న రవి, పల్లా రఘు, హరి ,రాజారెడ్డి , చిన్న, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యానికి పెద్దపీట

తంబళ్లపల్లె ఆగస్టు 21 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి పంచాయతీలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేసినట్లు కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. కోసువారిపల్లిలోని వీధులలో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేయించి డంపింగ్ యార్డ్‌కు తరలించి ఎరువు తయారీకి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా మురికినీటి కాలువలు శుభ్రం చేయించి దోమల నివారణకు బ్లీచింగ్ పిచికారి చేయించారు. తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయించి ప్రజలకు ఆరోగ్య సూత్రాలతో పాటు పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. ప్రతి నిత్యం గ్రీన్ అంబాసిడర్లు పారిశుద్ధంపై శ్రద్ధ వహించాలని సూచించారు.

